




APTEL/25/A5250

మన రాజధాని
# రక్షణ
నిజం మా బలం

ఎడిటర్ : నరేంద్ర

గుంటూరు | సంపుటి : 1 | సంచిక : 95 | పేజీలు : 4 | మంగళవారం 7 ఏప్రిల్ 2026 | వెల : 4/-




## సోమవారంలోపే 60లక్షల క్లెయిమ్‌ల పరిష్కారం

- బంగాల్ ఎస్ఐఆర్‌పై సుప్రీం కోర్టు విచారణ
- అభ్యంతరాల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేసిన సర్వోన్నత న్యాయస్థానం
- రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర బలగాలను ఉపసంహరించేది లేదు

# మరుగున పడిన మహా క్షేత్రాలు







- ఆస్తులు వందల ఎకరాలు... ఆదాయం లక్షలు...
- అయినా నిర్లక్ష్యంలో త్రివిక్రమ స్వామి, అగస్తేశ్వర దేవాలయలు
- దేశంలో ఐదో స్థానమని చరిత్ర... చెరుకూరులో నిర్లక్ష్యానికి గురైన దేవాలయలు
- చిలకలూరిపేట మహారాజు ఇచ్చిన 500 ఎకరాల ఆస్తులు... అయినా అభివృద్ధి కనిపించని పరిస్థితి
- ఏడాదికి లక్షల్లో ఆదాయం... భక్తులకు మాత్రం సౌకర్యాలు లేవని గ్రామస్తుల ఆవేదన
- టూరిజం, ఎండోమెంట్ శాఖలు దృష్టి పెడితే క్షేత్రం మహాక్షేత్రంగా మారే అవకాశమని అభిప్రాయం




బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని చెరుకూరు గ్రామంలో ఉన్న ప్రాచీన త్రివిక్రమ స్వామి, అగస్తేశ్వర దేవాలయం చరిత్ర, ఆస్తులు, ఆదాయం పరంగా విశిష్ట స్థానం కలిగి ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో మాత్రం నిర్లక్ష్యానికి గురవుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేశంలో స్వయంభూ దేవాలయాలలో ఐదో స్థానంలో ఉందని చెప్పబడే ఈ క్షేత్రానికి అప్పట్లో చిలకలూరిపేట మహారాజు దాదాపు 500 ఎకరాల భూమిని దేవాదాయ ఆస్తిగా దానం చేసినట్లు చరిత్ర చెబుతోంది. ఈ భూముల ద్వారా లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ దేవాలయంలో మౌలిక సదుపాయాలు లేకపోవడం, భక్తులకు సరైన వసతులు లేకపోవడం, పర్యాటక ప్రాధాన్యం పొందకపోవడం గ్రామ ప్రజలను ఆవేదనకు గురిచేస్తోంది.

3











# మాట ఇచ్చా చేస్తా

- అమృత్ భారత్ పథకంలో పిఠాపురం రైల్వే స్టేషన్ అభివృద్ధి
- ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కృషితో రూ. 37.25 కోట్ల అభివృద్ధి పనులు
- ఆధునిక సౌకర్యాలతో మారనున్న పిఠాపురం రైల్వే స్టేషన్ రూపురేఖలు



పిఠాపురం రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద అభివృద్ధి చేసేందుకు కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కృషితో రూ.37.25 కోట్లతో స్టేషన్‌లో మౌలిక వసతులు మెరుగుపరచనున్నారు. ఈ పనులతో పిఠాపురం స్టేషన్ ఆధునిక సదుపాయాలతో సర్వాంగ సుందరంగా మారనుంది.

3

# 'జలధార'తో ప్రతి ఎకరానికి నీరు

- సీఎం చంద్రబాబు:
- యాడికిలో 'నీటి భద్రత -- సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమానికి శ్రీకారం
- జల సంరక్షణకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం
- భూగర్భ జలాల పెంపు, చెరువుల పూడికతీతపై రాష్ట్రవ్యాప్త చర్యలు రైతులతో ముఖాముఖి...
- ఆధునిక సాగు విధానాలపై సీఎం చర్చ
- అమరావతికి చట్టబద్ధతపై సీమ ప్రజల హర్షం

*అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోని యాడికిలో 'జలధార -- నీటి భద్రత, సాగునీటి సంఘాల బాధ్యత' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు 100 రోజుల ప్రత్యేక కార్యాచరణను ప్రకటించారు. పరిగెత్తే నీటిని నిలబెట్టడం, భూగర్భ జలాలను పెంచడం, ప్రతి ఎకరానికి సాగునీరు అందించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతులతో నేరుగా మాట్లాడి సాగు విధానాలపై వివరాలు తెలుసుకున్నారు.*

3



# పుష్కలంగా ఆహార నిల్వలు

- దేశంలో మూడు రెట్లు అధికంగా ఆహార నిల్వలు
- దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగలేదు
- నిత్యావసర వస్తువుల ధరల విషయంలో కీలక ప్రకటన చేసిన కేంద్ర ప్రభుత్వం
- దేశంలో పుష్కలంగా ఆహార నిల్వలు ఉన్నాయన్న మోదీ సర్కార్



